




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం, అక్టోబర్ 11, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## గురుద్వారా, ఆలయాన్ని కూల్చనివ్వకండి

మూసీ రివర్‌బెడ్‌లో ఉన్నాయంటూ మార్కింగ్ అక్రమం

హైడ్రా, అధికారుల తీరు సరికాదు..హైకోర్టులో పిటిషన్

## బెంగళూరు చెరువులు బాగుపడిందెలా?

పొరుగు రాష్ట్రానికి వెళ్లి పరిశీలించనున్న హైడ్రా

35 నీటి వనరుల పునరుద్ధరణ విధానంపై ఆరా

లేక్ మ్యాన్ మల్లిగవాడ్‌తో రంగనాథ్ సమావేశం



## పలువురు ఐఏఎస్‌లకు షాక్

అమ్రపాలి, రోనాల్డ్ రోస్ తదితరులకు ఏపికి కేటాయింపు

వెంటనే రిపోర్టు చేయాలని కేంద్రం ఆదేశాలు





హైదరాబాద్,అక్టోబర్10 : తెలంగాణలో కొనసాగుతున్న పలువురు ఐఏఎస్ అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయిస్తూ కేంద్రం ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు ఆయా ఐఏఎస్ అధికారులు వెంటనే ఏపీలో రిపోర్ట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా కొనసాగుతున్న ఆమ్రపాలి కాట, విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్న రోనాల్డ్ రోస్, వాణిప్రసాద్, ప్రశాంతితో

మిగతా 2 లో



## అశ్రునయనాల మధ్య రతన్ టాటా అంత్యక్రియలు

మహారాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహణ

అమిత్ షా, సిఎం షిండే, పారిశ్రామిక దిగ్గజాల నివాళి



ముంబై,అక్టోబర్10 : పారిశ్రామిక దిగ్గజం,టాటా గ్రూప్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా అంత్యక్రియలు అశ్రు నయనాల మధ్య పూర్తయ్యాయి. మహారాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహించారు. అంతకుముందు పలువురు ప్రముఖులు రతన్ టాటా

మిగతా 2 లో



## రేవంత్ పాలనలో రైతులకు నిద్ర లేదు

ఇచ్చిన హామీల కోసం రోడ్డెక్కుతున్నారు

మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్నదాతలను కష్టాలను వెంటాడుతూనే ఉన్నాయి. రేవంత్ పరిపాలనలో రైతు కంటి నిండా నిద్రపోయే పరిస్థితి లేకుండా పోయింది. 24 గంటల ఉచిత విద్యుత్ కోసం పోరాటం, రైతుబంధు కోసం పోరాటం, రుణమాఫీ కోసం పోరాటం.. ఇలా అనేక రకాలుగా అన్నదాతలు రోడ్డెక్కుతూనే ఉన్నారు. చివరకు

మిగతా 2 లో



## అస్తవ్యస్త విధానాలతో కాంగ్రెస్ పాలన

బీఆర్ఎస్ బాటలోనే రేవంత్ సర్కారు

కూల్చివేతలతో ప్రజల్లో భయాందోళనలు: కిషన్‌రెడ్డి



## అది పరిహారం కాదు.. పరిహాసం: కేటీఆర్



## ఆదాయం లీకేజీని అరికట్టండి!

ఇసుక పక్కదారి పట్టకుండా రీచ్‌లలో కెమెరాలు

ప్రజలపై భారం పడకుండావసూళ్లు పెరగాలి

పరిశ్రమలకు వాడని ప్రభుత్వ భూములు వెనక్కి

స్వగృహ ఇళ్ల అమ్మకాలపై తొందరగా నిర్ణయం

శాఖలు సమన్వయంతో రాబడి పెంచాలి

అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్

హైదరాబాద్, అక్టోబరు 10 : రాష్ట్ర ఖజానా ఆదాయం పెంచే మార్గాలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రజలపై భారం పడకుండా ఆదాయం పెంచాలన్న లక్ష్యంతో ఆ దిశగా వచ్చిన ప్రతిపాదనలను పరిశీలిస్తోంది. గనుల ఆదాయం పెంచడం, ఇసుక అక్రమాలను అరికట్టి ప్రభుత్వానికి ఆదాయం జమయ్యేలా చూడటం, రాజీవ్ స్వగృహ ఫ్లాట్లు అమ్మడం, వాణిజ్య పన్నుల్లో ఎగవేతలను అరికట్టడం, పరిశ్రమలకు ఉపయోగించని ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకోవడం తదితర మార్గాల ద్వారా ఆదాయాన్ని పెంచాలని ప్రా?థమికంగా నిర్ధారణకు వచ్చింది. ఆదాయ పెంపు మార్గాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం కీలక శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కతోపాటు ఆర్థిక, వాణిజ్య పన్నులు, గనులు, పురపాలక, గృహ నిర్మాణ శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఇసుక రీచ్‌ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు గరిష్ఠ ఆదాయం సమకూరేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్ని ఇసుక రీచ్‌లలో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఏర్పాటు చేయడంపై చర్చించారు. రీచ్‌ల నుంచి వెళ్తున్న ఇసుక పక్కదారి పట్టకుండా, ప్రభుత్వ ఖజానాకు నష్టం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని

(మిగతా 2వ పేజీలో)



## పట్నం వదిలి.. పల్లెబాట

చౌటుప్పల్‌లో హైదరాబాద్ విజయవాడ జాతీయరహదారిపై బారులు తీరిన వాహనాలు

జాతీయ రహదారిపై వాహనాల రద్దీ

చౌటుప్పల్ రూరల్, చౌటుప్పల్ టౌన్, అక్టోబరు 10: సద్దుల బతుకమ్మ దసరా పండుగ నేపథ్యంలో ప్రజలు గురువారం పట్టణం నుంచి పల్లెబాట పట్టారు. హైదరాబాద్ నుంచి ప్రజలు స్వగ్రామాలకు బయలుదేరారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రజలు వివిధ వాహనాలలో సొంత గ్రామాలకు చేరుకుంటున్నారు. విజయదశమి పండుగకు ప్రజలు స్వగ్రామాలకు బయలుదేరి వెళుతుండటంతో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి సందడిగా మారింది. వందలాది వాహనాలు జాతీయరహదారిగుంగా బారులుతీరి వెళ్లాయి. ఉదయం నుంచి రాత్రి వరకు రహదారిపై వాహనాల రద్దీ నెలకొంది. బస్సులు, కార్లు, ద్విచక్రవాహనాలు, ఆటోల్లో ప్రజలు

(మిగతా 2వ పేజీలో)

# మన బతుకమ్మ పండుగ పై వార్త మిర్రర్ జిల్లా ప్రతినిధితో ప్రముఖ సామాజికవేత్త డా.ర్యాకల శ్రీనివాస్ ముఖాముఖి

భువనగిరి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ తో మన బతుకమ్మపై డా ర్యాకల శ్రీనివాస్ తో ముఖాముఖి వార్త మిర్రర్ తో మాట్లాడుతూ దేశంలో ఎన్నో పండుగలు ఉన్నాయి, సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేసే భారతదేశంలో పండగలకు విశిష్ట స్థానం ఉంది అన్నారు. మన రాష్ట్రంలో కూడా అనేక పండుగలు జరుపుకుంటాము. అయితే బతుకమ్మ పండుగకు మాత్రం ఒక విశిష్టమైన స్థానం ఉంది అన్నారు. తెలంగాణ సంస్కృతికి, వారసత్వానికి, అస్తిత్వానికి, కులవృత్తులకు, ఈ పండుగ ప్రతీక, ఈ పండుగకు ఇంకొక్క ప్రత్యేకత ఏమిటంటే, కేవలం తెలంగాణ భౌగోళిక ప్రాంతంలోనే ఈ పండుగ జరుపుకుంటారు. మన బతుకమ్మ చరిత్ర తెలంగాణ బడుగు బలహీన వర్గాల (%దీజ%)ల, చరిత్ర. ఈ పండుగ ఎందుకు జరుపుకుంటాము అనేది చరిత్రలో అనేక కథలు ఉన్నాయి, ఇది గ్రామీణ జానపద పండగ, ఈ పండుగ ఎలా వచ్చిందో మూలాలు తెలుసుకోవడం కష్టతరం, చరిత్రకారుల అంచనా ప్రకారం 2000 సంవత్సరాల క్రితం, తెలంగాణను పరిపాలించిన మొదటి ప్రఖ్యాత శాతావాహనుల (బలహీన వర్గాల) చెందిన వంశ%శీ% కాలం నుండి ఈ పండుగ ప్రారంభమైందని చరిత్రకారుల ఒక అంచనా, తరువాత కాకతీయుల కాలంలో ఎక్కువ ప్రాచుర్యంలోకి వచ్చిందని చరిత్రకారుల విశ్వాసం. తరువాత కుతుబ్ షాహిలు, తరువాత ఇబ్రహీం నిజాం, కాలంలో కూడా ఎంతో ప్రాచుర్యంలో ఉంది. తరువాత, మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ నిజాం రాజు కాలంలో, దొరలు, పెత్తందారుల, భూస్వాములు, రజాకారులతో కలిసి, బతుకమ్మ పండుగను ఎక్కువగా ఇష్టపడి చేసుకునే కుల వృత్తులు చేసుకునే మన ఆడపడుచులు బిసి అనేక రకాలుగా వేధించేవారు. దొరల పెత్తందారుల, భూస్వాముల, తోటలల్లో, ఆడవాళ్ళతో నగ్నంగా బతుకమ్మను ఆడించేవారు, దొరల, పెత్తందారుల, భూస్వాముల వలన, ఈ బతుకమ్మ పండుగతో పాటు, కులవృత్తులు చేసుకునే ఆడపడుచులు ఎన్నో ఇబ్బందులు, ఒడిదుడుకులు ఎదుర్కోవలసి వచ్చింది. దొరల, పెత్తందారల, భూస్వాముల, రజాకార్ల అరాచకాలను, ఆకృత్యాలకు, వ్యతిరేకంగా తెలంగాణ బడుగు బలహీన వర్గాల చెందిన మహిళలు, ముఖ్యంగా (కులవృత్తులు చేసుకునే ఆడపడుచులు) ఎన్నో బతుకమ్మ పాటల రూపంలో, నేటి తరానికి అందించారు. మన బతుకమ్మ పండుగ ఒక ఓరల్ ట్రెడిషన్, అంటే అమ్మమ్మల, నానమ్మలు, అమ్మల నుంచి వచ్చే



తరాలు ఈ బతుకమ్మ పాటలు నేర్చుకొని పాడుతారు, ఈ పాటలు జాగ్రత్తగా వింటే తెలంగాణ ప్రాంత చరిత్ర, సంప్రదాయాలు, నైతిక పరమైన అంశాలు, వచ్చే తరాలకు అత్యంత విలువైన సందేశాన్ని, సమాచారాన్ని ఈ పాటల రూపంలో అందిస్తున్నాయి అని అన్నారు పాటలతోనే కాదు పూజా విధానం కూడా బాగుంటుంది, పార్వతీ, (గౌరమ్మ) లక్ష్మీ, సరస్వతిని, త్రిమూర్తులను, పూజిస్తారు, ఈ పండుగలో వాడే పూలు కూడా ఎన్నో ఔషధ గుణాలు కలిగి ఉంటాయి. తెలంగాణ ఆడపడుచులు (కులవృత్తులు చేసుకునే నా ఆడపడుచులు), సంబరంగా ఎంతో ఇష్టంతో జరుపుకునే పండుగ మన బతుకమ్మ పండుగ, అని అన్నారు ప్రముఖ సామాజికవేత్త యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నేత డా, ర్యాకల శ్రీనివాస్

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### కనకదుర్గ, రాజరాజేశ్వరి మాత బాలా త్రిపుర సుందరి అలంకారాల్లో భక్తులకు దర్శనం





దేవరకొండ అక్టోబర్ 10 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో దేవి శరన్నవరాత్రుల మహోత్సవంలో భాగంగా గురువారం నాడు 8 వ రోజు సందర్భంగా శ్రీ వాసవి మాత కనకదుర్గ అలంకారంలోను, రాజరాజేశ్వరి మాత బాలా త్రిపుర సుందరి అలంకారంతో దర్శనమిచ్చారు. గురువారం నాడు వాసవి మాత అభిషేకం, అమ్మవారి సహస్ర నిర్వహించారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా దేవాలయంలో సాయంత్రం వాసవి మహిళలచే బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. వాసవి మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆడారు. అనంతరం బతుకమ్మ సంబరాలలో భాగంగా పోటీలలో గెలుపొందిన వారికి హైదరాబాద్ సాయి వెంకటేశ్వర ఇన్ఫ్రా ప్రాజెక్టు వారు రాచ మల్ల వెంకటేశ్వర్లు, ఓనం వెంకటేశ్వర్లు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి గుంతోజు శేఖరా చారి రెండవ బహుమతి ఆలంపల్లి నరసింహ పార్లతమ్మ మూడోవ బహుమతి నీలా చంద్రశేఖర్ శ్వేత లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చేదెళ్ల వెంకటేశ్వర్లు కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రచార కమిటీ చైర్మన్ రాచమల్ల వెంకటేశ్వర్లు వాసవి కళ్యాణ మండపం గౌరవ అధ్యక్షులు వనపర్తి మురళి స్వర్ణ వ్రత నిర్మాణ కమిటీ సభ్యులు వనం వెంకటేశ్వర్లు కర్నాటి పురుషోత్తం ఆర్యవైశ్య సంఘం సభ్యులు సముద్రాల సహదేవ్ సముద్రాల చంద్రశేఖర్ బికుమాళ్ళ లక్ష్మీనారాయణ వాసవి మహిళా సభ్యులు రాచమల్ల గీత చందా ఇందిరా చీదెళ్ళ శ్రీదేవి షీలా ధనలక్ష్మి కర్నాటి శాంత కుమారి కుంచకూరి సంధ్య గోవిందు తులసి దాచేపల్లి కల్పన దాచేపల్లి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలవరానికి తొలిసారి అడ్వాన్సు!

## రూ.2,424.46 కోట్లు ముందస్తుగా విడుదల చేసిన కేంద్రం


## రాష్ట్రానికి జలశక్తి శాఖ సమాచారం ఇందులో రీయింబర్స్‌మెంట్ 76 కోట్లు

## మిగతా 2,348 కోట్లు మొదటి విడత అడ్వాన్సు!

## డయాఫ్రం వాల్ నిర్మాణానికి ఇక నిధుల ఇబ్బంది లేదు

## నవంబరు నుంచి శరవేగంగా పనులు వాల్ వ్యయం రూ.990 కోట్లు

అమరావతి, అక్టోబరు 10 : పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ప్రకటించాక తొలిసారి కేంద్రం ముందస్తుగా నిధులు విడుదల చేసింది. వచ్చే నెల నుంచి కీలక నిర్మాణ పనులను ప్రారంభించనున్న తరుణంలో రాష్ట్రానికి రూ.2,424.463 కోట్లు అడ్వాన్సుగా ఇవ్వాలని కేంద్ర జలశక్తి శాఖ నిర్ణయించింది. సింగిల్ నోడల్ ఏజెన్సీ (ఎస్ఎన్ఏ) కింద 8000 కంటింజెన్సీ ఫండ్, 00 కంటెంజెన్సీ ఫండ్, 201 అప్రాప్రియేషన్స్ ఫ్రమ్ ది కన్సాలిడెటెడ్ ఫండ్, 00 డిఫాల్ట్ ఖాతాల్లో ఈ నిధులను జమచేయాలని బుధవారం తన అకౌంట్స్ విభాగానికి ఆదేశాలిచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు చేపట్టిన పనులకు గాను రూ.76.463 కోట్లను రీయింబర్స్‌మెంట్ కింద.. వచ్చే ఏడాది మార్చి 31 దాకా నిర్మాణ పనులు చేపట్టేందుకు రూ.2,348 కోట్లను అడ్వాన్సుగా విడుదల చేసింది. వాస్తవానికి ఇలా అడ్వాన్సుగా నిధులు ఇచ్చే విధానం కేంద్రానికి లేదు. రాష్ట్రప్రభుత్వం తన సొంత డబ్బులు ఖర్చుపెట్టి బిల్లులు పెడితే పరిశీలించి రీయింబర్స్ చేస్తుంటుంది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ముందస్తుగా నిధులివ్వాలని సీఎం చంద్రబాబు ప్రధాని మోదీని అభ్యర్థించడంతో తొలిసారిగా పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం అడ్వాన్సు రూపంలో నిధులు మంజూరు చేసింది. వాస్తవానికి పోలవరం తొలి దశ పనులకు, భూ సేకరణ, సహాయ పునరావాస కార్యక్రమాలకు రూ.12,567 కోట్లు కావాలని జలశక్తి శాఖను రాష్ట్రం కోరింది. ఈ ప్రతిపాదనను పరిశీలించిన ఈ శాఖ ఆ మొత్తం విడుదల చేయాలని కేంద్ర ఆర్థిక శాఖకు సిఫారసు చేసింది. ఈ సిఫారసులను ఈ ఏడాది మే నెలలో కేంద్ర కేబినెట్ ఆమోదానికి ఆర్థిక శాఖ పంపింది. కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ఈ మొత్తంలో ఈ ఆర్థిక సంవత్సరంలో వచ్చే మార్చి నెలాఖరు వరకు ఖర్చుచేయడానికి 7,218.68 కోట్లను ముందుగా విడుదల చేయాలని రాష్ట్రం కోరింది. సదరు ప్రతిపాదనలను పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) మదింపు చేసి.. ఏకంగా రూ.2,276.76 కోట్లకు కోత వేసింది. 4,941.92 కోట్లకు మాత్రమే ఆమోదిస్తూ గత నెల 30వ తేదీన జలశక్తి శాఖకు పంపింది. ఇందులో ఇప్పుడు రూ.2,424.463 కోట్లను ఆ



శాఖ తొలివిడతగా విడుదల చేసింది. ఇక నవంబరు నుంచి ప్రారంభించే డయాఫ్రం వాల్ పనులకు నిధుల కొరత ఉండదని జల వనరుల శాఖ హర్షం వ్యక్తం చేస్తోంది. అడ్వాన్సుగా ఇచ్చిన రూ.2,348 కోట్లలో రూ.990 కోట్లు వాల్‌కు ఖర్చుచేయాలని భావిస్తోంది. కాగా.. పోలవరానికి విడుదల చేసే నిధుల కోసం ప్రత్యేక బ్యాంకు ఖాతా తెరవాలని జలశక్తి శాఖ రాష్ట్రాన్ని ఇప్పటికే ఆదేశించింది. కేంద్ర ప్రాయోజిత పథకం కింద పోలవరాన్ని నిర్మిస్తున్నందున ప్రత్యేక అకౌంట్‌ను ప్రారంభించేందుకు సీఎస్‌పీ నంబర్‌ను పంపాలని రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఆ నంబర్‌ను పంపగానే ప్రత్యేక ఖాతా తెరవనుంది.

# 100 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన హర్షణీయం

### ::: కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : మునుగోడు మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు .కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి ప్రత్యేక చొరవతో 100 కోట్ల వ్యయంతోమునుగోడు నియోజక వర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడం హర్షణీయమని అన్నారు కాంగ్రెస్ నేత ఉప్పల లింగస్వామి మా ప్రియతమ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గం అద్భుత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం లభిస్తుందని తెలిపారు మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులుగా రాష్ట్ర మంత్రిగా తెలంగాణ రాష్ట్రంలో మునుగోడు నియోజకవర్గం లో అభివృద్ధి పరుగులు తీస్తుందని తెలిపారు కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగస్వామి

# ఆదాయం లీకేజీని అరికట్టండి!

సీఎం ఆదేశించారు. గనుల శాఖకు సంబంధించి రాయల్టీలు, లీజుల వసూలు, కొత్త గనుల అనుమతులు, నూతన ఆదాయ మార్గాలపై చర్చించారు. కాగా, రాజీవ్ స్వగృహకు సంబంధించిన ఫ్లాట్లు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉన్నాయని సమావేశంలో అధికారులు తెలిపారు. వీటన్నిటి నిర్మాణాలు ఇప్పటికే దాదాపు పూర్తి అయ్యాయని, కొన్నిచోట్ల మాత్రమే కొంత శాతం పనులు మిగిలి ఉన్నాయని, తక్కువ ఖర్చుతో వీటిని పూర్తి చేయవచ్చని వివరించారు. వీటిని విక్రయిస్తే దాదాపు రూ.1500 కోట్లు వస్తాయని అంచనా వేశారు. గతంలోనూ ఈ ఆలోచన చేసినా అన్ని ఫ్లాట్లు అమ్ముడు పోలేదు. ఈ ఫ్లాట్లు విక్రయించే అంశంపై త్వరితగతిన ఓ నిర్ణయం తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. గతంలో ప్రైవేటు సంస్థలకు కేటాయించిన ప్రభుత్వ భూములను పారిశ్రామిక అవసరాలకు ఉపయోగించకుంటే వెనక్కి తీసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ విషయంపై ఇటీవలే హైకోర్టు సైతం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఇలాంటి భూములు రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఏ మేర ఉన్నాయో గుర్తించాలని ఆదేశించారు. ప్రభుత్వాదాయం పెంచేందుకు కీలక శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి చెప్పారు. కొత్త ఆదాయ మార్గాలపైనా దృష్టి పెట్టాలని సూచించారు. సమీక్షలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రోడ్డు భవనాల ముఖ్య కార్యదర్శి వికాసరాజ్, వాణిజ్య పన్నుల శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీ, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, గనుల శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, హౌసింగ్ కార్యదర్శి బుద్ధప్రకాష్ పాల్గొన్నారు.

# పట్నం వదిలి.. పల్లెబాట

సొంత గ్రామాలకు పయనమయ్యారు. వాహనాలతో హోటళ్ళు, దాబాలు కిటకిటలాడాయి. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేటు వద్ద దసరా వాహనాల రద్దీ నెలకొంది. టోల్‌గేటు వద్ద వాహనాలు బారులు తీరి వెళ్లాయి. 16గేట్లకు గాను 10 గేట్లకు ద్వారా వాహనాలను విజయవాడ వైపు పంపించారు. సాధారణ రోజుల్లో 35 వేలకు పైగా రాకపోకలు సాగిస్తుండంగా దసరా నేపథ్యంలో గురువారం 10 వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగించిన్నట్టు నిర్వహకులు తెలిపారు. ఫాస్టాగ్‌లతో టోల్‌గేటు వద్ద వాహనాలు సాఫీగా వెళ్ళిపోయాయి. ట్రాఫిక్‌జామ్ కాకుండ టోల్‌గేటు నిర్వహకులు నియంత్రణ చర్యలు చేపట్టారు. టోల్‌గేటు నిర్వహకులు, ట్రాఫిక్ పోలీసులు జాతయరహదారిపై పెట్రోలింగ్ నిర్వహించి ట్రాఫిక్ జామ్‌కాకుండా చూశారు.

# అస్తవ్యస్త విధానాలతో కాంగ్రెస్ పాలన

### బీఆర్ఎస్ బాటలోనే రేవంత్ సర్కారు

### కూల్చివేతలతో ప్రజల్లో భయాందోళనలు: కిషన్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబరు 10 : బీఆర్ఎస్ ప్రభుత్వంలాగానే కాంగ్రెస్ సర్కారు కూడా అస్తవ్యస్త విధానాలతో పాలన కొనసాగిస్తోందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎసలాగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అనాలోచితంగా వ్యవహరిస్తుండడంతో లక్షలాది మంది ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారన్నారు. మూసీ సుందరీకరణకు బీజేపీ వ్యతిరేకం కాదని చెప్పారు. కానీ, ఆ పేరు చెప్పి, పేదల ఇళ్లు కూల్చడమేంటని నిలదీశారు. మూసీతో ముడిపడి ఉన్న నగర మురుగునీటి వ్యవస్థకు పరిష్కారం చూపకుండా పేదల ఇళ్లు కూల్చి, వేలాది మంది బాధితులను ఎలా ఆదుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ కూడా పేదల ఇళ్లు మార్కింగ్ చేసిందని, స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో వెనకడగు వేసిందని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రంగారెడ్డి రూరల్, అర్బన్, హైదరాబాద్ సెంట్రల్, మహంకాళి, గోల్కొండ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పార్టీ అధ్యక్షులు, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లతో కిషన్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ కట్టాలని, ఆ తర్వాతే సుందరీకరణ పనులు చేపట్టాలని ప్రభుత్వానికి సూచించారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం అయ్యప్ప సొసైటీలో అక్రమ కట్టడాలంటూ కొన్ని కూల్చివేతలు చేపట్టి భయభ్రాంతులకు గురిచేయగా, ఇప్పుడు హైడ్రా పేరిట కాంగ్రెస్ కూడా అదే పనిచేస్తోందని మండిపడ్డారు.

# అది పరిహారం కాదు.. పరిహాసం: కేటీఆర్

హైదరాబాద్, అక్టోబరు 10 : వరదలు ముంచెత్తిన నష్టంతో విలవిలలాడిన రైతాంగాన్ని కాంగ్రెస్ సర్కారు మరో సారి నిండా ముంచిందని, అది పరిహారం కాదు.. పరిహాసమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. 3.35 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే.. 79,574 ఎకరాలకు కంటి తుడుపుగా పరిహారమిచ్చి మమ అనిపించడం దారుణమని పేర్కొన్నారు. రైతులను ఆదుకునే విషయంలో ఉదారంగా వ్యవహరించలేరా? మానవత్వం ప్రదర్శించలేరా? అని నిలదీశారు. 4.15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. 5.20లక్షల ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లిందంటూ కేంద్ర బృందానికి నివేదిక ఇచ్చింది నిజం కాదా? అని నిలదీశారు. ఇప్పుడు ఇంత భారీ కోతలతో పంట నష్టం అంచనాలను ఎందుకు తలకిందులు చేశారో..సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# కొండా సురేఖకు సమన్లు!

వ్యక్తిత్వ హననానికి ప్రయత్నించారని అన్నారు. తెలంగాణ ఆవిర్భావం నుంచి తొమ్మిదేళ్ల పాటు మంత్రి హోదాలో రాష్ట్ర ప్రగతి కోసం అనేక అభివృద్ధి పనులు చేపట్టానని కేటీఆర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అలాంటి తనపై రాజకీయంగా బురద జల్లేందుకు ఫోన్ ట్యాపింగ్, సినీ రంగ ప్రముఖులను బెదిరించడం, డ్రగ్స్, రేవ్ పార్టీలంటూ తనకు ఎలాంటి సంబంధం లేని అవాస్తవ విషయాలను ఆపాదిస్తూ అసత్యాలను కొండా సురేఖ మీడియా ముందు మాట్లాడి తన గౌరవ మర్యాదలకు భంగం కలిగించారని కేటీఆర్ పేర్కొన్నారు. భారత న్యాయ సంహితలోని సెక్షన్ 356 ప్రకారం సురేఖపై క్రిమినల్ పరువు నష్టం కేసు నమోదు చేయాలని తన ప్రైవేట్ ఫిర్యాదులో కోరారు. ఈ కేసులో సాక్షులుగా తుల ఉమ, బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, దాసోజు శ్రవణ్‌లను పేర్కొన్నారు. కొండా సురేఖ చేసిన వివాదస్పద వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలు, టీవీ చానెళ్లలో ప్రసారమైన వార్తలు, పత్రికల్లో, వెబ్‌సైట్లలో ప్రచురితమైన వార్తా కథనాలను కలిపి మొత్తం 23 ఆధారాలను కోర్టుకు కేటీఆర్ న్యాయవాదులు సమర్పించారు.



## సాయి ప్రకాష్ నగర్ కాలనీ ఆర్చ్ ను, సీసీ రోడ్డును ప్రారంభించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...ఎల్బీనగర్ నియోజకవర్గంలోని హస్తినాపురం డివిజన్లో సాయి ప్రకాష్ నగర్ కాలనీ యొక్క నూతన ఆర్చ్ ను మరియు సిసి రోడ్లను ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రారంభించిన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, హస్తినా పురం బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షుడు సత్యం చారి, మరియు నాయకులు రవి ముదిరాజ్, చీర శ్రీనివాస్, సదానంద రెడ్డి, మరియు సాయి ప్రకాష్ నగర్ కాలనీకి చెందిన రాఘవేంద్ర, రామకృష్ణ, ప్రవీణ్ కుమార్, రాజశేఖర్ రావు, నరోత్తం గుప్త తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర కుల గణన రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపిన బీసీ సంఘాలు

**- ముఖ్యమంత్రిని కలిసిన వారిలో సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణలో బీ.సీ. సామాజిక, ఆర్థిక, కుల సర్వే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలన్న ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంక్షేమ సంఘం నేతలు జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారిని కలిసి ప్రభుత్వ నిర్ణయంపై వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే శ్రీహరి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులుతో పాటు సగర/ఉప్పర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర గారితో పాటు పలువురు బీసీ సంక్షేమ సంఘం నేతలు పాల్గొన్నారు.



## పూడూరు మండల అధ్యక్షులుగా సి.వీరన్న నియామకం

**తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి**

**పూడూరు మండల గౌరవ అధ్యక్షులు, ఉపాధ్యక్షులుగా కె.మహేంధర్,రవి**

వికారాబాద్, అక్టోబర్ 10(వార్త మిర్రర్)

వికారాబాద్ జిల్లా పూడూరు మండల నూతన కమిటీ నియామకంలో భాగంగా కుసుమదారి మహేందర్ ను పూడూరు మండల గౌరవ అధ్యక్షులుగా ,సి.వీరన్న ను పూడూరు మండల అధ్యక్షులుగా ,సి.రవి ను పూడూరు మండల ఉపాధ్యక్షులుగా నియమిస్తూ తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరు వెంకటేష్ వారికి నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పజెప్పిన భాధ్యతలను జాతి అభివృద్ధి కోసం ఎస్సీ రిజర్వేషన్ కోసం హక్కుల కోసం రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ పిలుపు మేరకు పనిచేస్తామని అదేవిధంగా జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా కమిటీ తరపున కొత్తగా నియమితులైన వారికి అభినందనలు తెలిపారు.



## మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి యువ నాయకులు కార్తీక్ రెడ్డి, కౌశిక్ రెడ్డి**

రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి )= అక్టోబర్ 10 :.... లిమహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే . పి. సబితా ఇంద్రారెడ్డి , మరియు యువ నాయకులు . కార్తీక్ రెడ్డి కౌశిక్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకముగా కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి కార్తీక్ రెడ్డి కౌశిక్ రెడ్డి జన్మదినోత్సవం జరుపుకుంటున్న కామేష్ రెడ్డి కి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# శక్తి శాలి భారత్ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ ధ్యేయం.

**ఆర్ఎస్ఎస్ ప్రాంత సహ వ్యవస్థా ప్రముఖ్ తిరుమల్ జీ**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 10 శక్తి శాలి భారత్ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ ధ్యేయమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత సహ వ్యవస్థా ప్రముఖ గంటా తిరుమల్ జీ అన్నారు. ఆర్ఎస్ఎస్ జగిత్యాల జిల్లా విజయదశమి ఉత్సవం బుధవారం పట్టణంలోని గీతా విద్యాలయం మైదానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా విచ్చేసిన తిరుమల్ జి మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక సంఘం ప్రారంభించి ఈ విజయదశమి ఉత్సవంతో 100 సంవత్సరములు పూర్తి అయిందన్నారు. వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ పునర్నిర్మాణమే ధ్యేయంగా ఆర్ఎస్ఎస్ ను డాక్టర్ హెడ్గేవార్ స్థాపించారని తెలిపారు. విజయదశమి ఉత్సవం రోజు శక్తి ఉపాసన ముఖ్య ఉద్దేశంగా ఉంటుందన్నారు. వ్యక్తులు కాని, సమాజం కానీ, దేశం గానీ శక్తివంతంగా ఉంటేనే మన మాట చెల్లుబాటు అవుతుందన్నారు. శక్తివంతమైన దేశ నిర్మాణం కోసం ప్రజలు కూడా తమ ఆలోచన విధానాన్ని మార్పు చేసుకోవాలని సూచించారు. చుట్టూ శత్రు దేశాలు ఉన్నప్పటికీ అతి చిన్న దేశమైన ఇజ్రాయిల్ అత్యంత శక్తివంతమైన తీవ్రవాదులను మట్టి కనిపిస్తున్న తీరు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉందన్నారు. ఇజ్రాయిల్ లోని ప్రతి వ్యక్తి ఒక సైనికుడేనని, ప్రతి వ్యక్తి ఒక దేశభక్తుడేనని అలాంటి దేశానికి ఎంతటి ఆపద వచ్చిన సులభంగా ఎదుర్కొంటుందన్నారు. దేశంలోని ప్రజల్లో ఎన్ని విభేదాలు ఉన్నప్పటికీ దేశానికి ఆపద వస్తే ఒకే తాటిపై నిలబడే సంస్కృతిని అలవర్చుకోవాలని సూచించారు. అంతకుముందు స్వయం సేవకులు ఈ గీత విద్యాలయం



నుండి బయలుదేరి పట్టణంలోని ప్రధాన వీధుల గండ పథ సంచలనం (రూట్ మార్చ్) భారతీయ వాయిద్యాలతో నిర్వహించిన ఈ పథసంచరం పట్టణ వాసులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ సంఘచాలక్ డాక్టర్ భీమనాతి శంకర్, జిల్లా సంఘచాలక్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి, నగర సంఘ చాలక్, జీడిగే పురుషోత్తం జిల్లాలోని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# గ్లోబల్ ఇన్నోవేషన్, ఇన్వెస్ట్‌మెంట్ అవకాశాల కోసం టీ కన్సల్ట్ ద్వారా రాయల్ అలయన్స్

**- సందీప్ మఖ్తల పిలిప్పిన్స్ రాణి మారియ లియోనారా టోరెస్ సంయుక్త కార్యాచరణతో ప్రపంచవ్యాప్తంగా కార్యక్రమాలు**

**- టీ హబ్ వేదికగా కుదిరిన చారిత్రక ఒప్పందంతో వినూత్న మార్పులకు శ్రీకారం**

**- సుస్థిర అభివృద్ధి కోసం రాచరిక కుటుంబాలచే వినూత్న అవకాశాలను ఆవిష్కరించేందుకు కొత్త ఒప్పందం**


హైదరాబాద్, అక్టోబర్ 10,(వార్త మిర్రర్ ): ప్రపంచవ్యాప్తంగా ఇన్నోవేషన్, ఇన్వెస్ట్‌మెంట్ అవకాశాలను కల్పించేందుకు టీ కన్సల్ట్ చైర్మన్ సందీప్ మఖ్తల పిలిప్పిన్స్ రాణి మారియ లియోనారా టోరెస్ సంయుక్త కార్యాచరణ ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఔత్సాహికులకు మేలు చేసేందుకు టీ కన్సల్ట్ ద్వారా రాయల్ అలయన్స్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ గుర్తింపు పొందిన టీ హబ్ వేదికగా ఈ మేరకు అంగీకారం పత్రం(ఎంఓయూ) మార్చుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న రాచరిక కుటుంబాలచే సుస్థిర అభివృద్ధి కోసం ఔత్సాహికులకు ప్రోత్సహించేందుకు వినూత్న అవకాశాలను ఆవిష్కరించడం, ఇన్వెస్ట్‌మెంట్ సహాయం అందించడం ఈ రాయల్ అలయన్స్ యొక్క ప్రధాన ఉద్దేశం. టెక్నాలజీ ఆధారంగా సమాజంలో సానుకూల పురోగామి మార్పులు తీసుకురావడం లక్ష్యంగా, ఈ ప్రక్రియను వేగవంతంగా ముందుకు పోయేందుకు కావాల్సిన తోడ్పాటును అందించడం ఉద్దేశంగా ఈ ఒప్పందం ద్వారా టీ కన్సల్ట్ చైర్మన్ సందీప్ మఖ్తల మరియు పిలిప్పిన్స్ రాణి మారియ లియోనారా టోరెస్ ముందుకు సాగనున్నారు. టీ కన్సల్ట్ రాయల్ అలయన్స్ ద్వారా చేపట్టే గ్లోబల్ ఇన్నోవేషన్ %౮% ఇన్వెస్ట్మెంట్ కార్యాచరణలో భాగంగా రాచరిక కుటుంబాలను, ప్రభుత్వాలను, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులను కటింగ్ ఎడ్జ్ టెక్నలజీ ఇన్నోవేషన్ల ద్వారా అనుసంధానం చేసి, ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న పలు సవాళ్లను ఎదుర్కొనే రీతిలో ముందుకు సాగుతారు. ఈ ఒప్పందం ద్వారా, పెద్ద ఎత్తున అవకాశం ఉన్న పెట్టుబడులను సమీకరించి సృజనాత్మక ఆవిష్కరణలను ప్రోత్సహించడంతో పాటుగా సామాజిక సమస్యలకు పరిష్కారానికి కృషి చేస్తుంది. తద్వారా ఆర్థిక పురోగామి వృద్ధికి పాటుపడుతుంది. ముఖ్యంగా, విద్య, వైద్యం, సుస్థిరాభివృద్ధి సాంకేతిక రంగాల్లో ఈ రాయల్ అలయన్స్ ప్రోగ్రాం తన కార్యాచరణను చేపడుతుంది. ఇన్నోవేషన్ రంగంలో అంతర్జాతీయంగా గుర్తింపును సొంతం చేసుకున్న టీ హబ్ వేదికగా కుదిరిన ఈ రాయల్ అలయన్స్ యొక్క మొదటి ఒప్పందం తదుపరి దశలో



ప్రపంచవ్యాప్తంగా ఉన్న రాజవంశస్తుల యొక్క సహాయ సహకారాలతో ఇన్నోవేషన్, ఇన్వెస్ట్‌మెంట్ల అంశాలలో సామాజిక ప్రభావం లక్ష్యంగా కృషి చేయనుంది. సామాజికంగా ఎదురవుతున్న సవాళ్లు, ఈ రంగంలో ఆవిష్కరణలకు ఉన్న వెసులుబాట్లు,ఎదురయ్యే సవాళ్లు - పరిష్కారాలు, పెట్టుబడికి ఉన్న అవకాశాలు, సామాజికంగా కలిగే ప్రయోజనాలపై రాయల్ అలయన్స్ కృషి చేస్తుంది. పిలిప్పిన్స్ రాణి క్వీన్ మారియా లియోనారా టోరెస్ మొదటి ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా మరిన్ని రాజవంశాలు ఈ వేదికతో కలిసి నడిచేందుకు అవకాశం ఉంది. ఈ ఒప్పందం సందర్భంగా టీ కన్సల్ట్ చైర్మన్ సందీప్ మఖ్తల మాట్లాడుతూ, %–% రాయల్ అలయన్స్ ద్వారా సంయుక్త కార్యాచరణతో ప్రపంచవ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టే ప్రక్రియకు మొదటగా ముందుకు వచ్చిన పిలిప్పిన్స్ రాణి మారియ లియోనారా టోరెస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజ్శేన్నాం. విశ్వవ్యాప్తంగా ఇన్నోవేషన్లు మరియు ఇన్వెస్ట్‌మెంట్ల అంశంలో కృషి చేసే ప్రక్రియలో ప్రస్తుతం కుదిరిన ఎంఓయూను తొలి అడుగుగా భావించవచ్చు ఈ ప్రక్రియ విశేష రీతిలో ముందుకు సాగనుంది. ప్రపంచవ్యాప్తంగా ఎదురయ్యే అనేక సంక్లిష్ట సమస్యలకు రాచరిక కుటుంబాల యొక్క సహకారం, సమన్వయంతో ఒక నెట్ వర్క్ ఏర్పాటు చేసి ముందుకు సాగే దిశగా మా విజన్ ఉండనుంది అని తెలియజేశారు. పిలిప్పిన్స్ రాణి మారియ లియోనారా టోరెస్ ఈ వినూత్న ఒప్పందం గురించి స్పందిస్తూ, “టీ కన్సల్ట్ ద్వారా కుదిరిన ఈ ఒప్పందం వల్ల ఆవిష్కరణలు, పెట్టుబడుల సమీకరణ ద్వారా సమాజాన్ని పురోగామి పథంలోకి తీసుకువెళ్లేందుకు మేం కలిగి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలకు అవకాశాలను కల్పించడం సుస్థిర అభివృద్ధి కోసం కృషి చేయడంపై మేం ప్రత్యేక దృష్టిని పెడుతున్నాం” అని వెల్లడించారు.

## సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములుకు మాతృవియోగం

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి....సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాతృమూర్తి చెరుపల్లి లక్ష్మమ్మ (96) గురువారం హైదరాబాదులో మృతి చెందారు. ఆమె మృతికి సిపిఎం నల్గొండ జిల్లా కమిటీ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె అంత్యక్రియలు గురువారం మధ్యాహ్నం తర్వాత చిట్యాల మండల కేంద్రంలో జరుగుతాయని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.





## దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 10 దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాయికల్ మండలం లోని కిష్టంపేట గ్రామంలో శ్రీ దుర్గా ఉత్సవ కమిటీ అధ్వర్యంలో పాత గ్రామ పంచాయతి వద్ద ప్రతిష్టించిన అమ్మవారు గురువారం రోజున దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పురోహితులు అంగడి పరమేశ్వర్ ఆది పరాశక్తి అమ్మవారి విశిష్టతను గ్రామస్తులకు వివరిస్తూ...... దుర్గామాత’ అని తలవగానే మన మదిలో త్రిశూలధారియై, వ్యాఘ్రవాహన అయి, శరణు కోరినవారిని రక్షించే చల్లని చూపుతో ప్రత్యక్షమవుతుంది. ఆ సకల శక్తి స్వరూపిణిని ‘ఓం కాత్యానాయ విద్మహే ఎ కన్యకుమారి ధీమహీ! తన్నో దుర్గీ ప్రచోదయాత్!’ అంటూ ప్రార్థన చేసి ఆరాధిస్తే, భక్తుల దుర్గతులు దూదిపింజల్లా ఎగిరిపోతాయని పరమేశ్వర్ తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అన్న ప్రసాద కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దుర్గా ఉత్సవ కమిటీ సభ్యులు, భవాని దీక్షా స్వాములు, భక్తులు, మహిళలు, నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.



## చండీ హెూమంలో పాల్గొన్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి అక్టోబర్ 10 వార్త మిర్రర్ ప్రతినిధి:–కల్వకుర్తి పట్టణలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చండీ హెూమ కార్యక్రమాన్ని ఆలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ సుఖ సంతోషాలతో ఉండేలా దేవుని కోరిక కోరాడు. ఈ కార్యక్రమంలో దారమోని గణేష్ పూరి రమేష్, వట్టేపు కిషోర్,పర్వతాలు గౌడ్ ,సురేష్ గౌడ్ ,రామకృష్ణ ,రవి ,విష్ణు, అల్లుడు కృష్ణ ,శేఖర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి 1 లక్ష విరాళం

కల్వకుర్తి అక్టోబర్ 10 వార్త మిర్రర్ ప్రతినిధి:– కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలో అసంపూర్తిగా ఉన్న ఎల్లమ్మ దేవాలయం నిర్మాణం కోసం గోలి సుదర్శన్ రెడ్డి ఒక లక్ష విరాళం అందించాడు. ఆలయ కమిటీ సభ్యులు గోలి సుదర్శన్ రెడ్డికి దేవాలయం వద్ద సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జంగయ్య, అశోక్,బాలస్వామి, కృష్ణయ్య, ఎల్లయ్య, పరుశరాములు,అల్లాజి చంద్రయ్య,లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.

కల్వకుర్తి అక్టోబర్ 10 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలో సుమారు 50 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుంచి చెక్కులను మండల ముఖ్య నాయకుల మధ్య అందించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు.పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిధులైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం తలకొండపల్లి మండలం రామకృష్ణాపురం,మాదాయిపల్లి గ్రామ పంచాయతీలలో దుర్గామాత నవరాత్రుల సందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలందరూ సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని కోరాడు.అనంతరం రామకృష్ణాపురంలో గుడి ప్రాంగణంలో కమాన్ నిర్మాణానికి (శతాబ్ది ఫౌండేషన్ అధినేత మరియు మండలముఖ్య నాయకులు కాసు శ్రీనివాసరెడ్డి గారి అధ్వర్యంలో) శంకుస్థాపన చేసినారు. తదుపరి కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తను పరామర్శించారు. కార్యక్రమంలో ఆమనగల్, కడ్తాల %ꠕ% తలకొండపల్లి మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో రతన్ టాటా కి ఘన నివాళులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 10జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని సర్దార్ వల్లభ భాయ్ పటేల్ విగ్రహం వద్ద బిజెపి రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో రతన్ టాటా కి కొవ్వొత్తులతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రతన్ టాటా భారత దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కల్లెడ ధర్మపురి, ప్రధాన కార్యదర్శులు బోడుగం శ్రీకాంత్ రెడ్డి, కుంభోజి రవి, ఉపాధ్యక్షుడు కునారపు భూమేష్, కార్యదర్శులు సామల్ల సతీష్, ఓబిసి పట్టణ అధ్యక్షుడు ఆశన్న, ఓబీసీ పట్టణ కార్యదర్శి సింగని సతీష్, సీనియర్ నాయకులు సుంటిగీకర్ రాము, మామిడాల లక్ష్మీనారాయణ, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# రాయికల్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 10

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళా మణులు ఆనందంగా జరుపుకున్నారు. బతుకమ్మ వేడుకలలో చివరి రోజైన ఆశ్వయుజ శుద్ధ అష్టమి రోజున సద్దుల బతుకమ్మను రాయికల్ మున్సిపల్ పాలకవర్గం పెద్ద చెరువు వద్ద, ఎవరికి ఇబ్బంది కలగకుండా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు ఐదు రకాల నైవేద్యాలు (పెరుగన్నం, పులిహోర, కొబ్బరన్నం, నువ్వులన్నం) తయారు చేసి బతుకమ్మకు సమర్పించారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... చిత్తుచిత్తుల బొమ్మ శివుడి ముద్దుల గుమ్మ అని బతుకమ్మ పాటలు పాడుతూ, సంప్రదాయంగా నృత్యం చేస్తూ సంతోషంగా జరుపుకున్నారు. రాయికల్ పురవీధుల గుండా మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మలను చేతబట్టి, పూలతో అలంకరించిన బతుకమ్మలను ఒకచోట కలిపి, పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. ఈ బతుకమ్మ వేడుకలలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, వైస్ చైర్పర్సన్ గండ్ర రమాదేవి, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి ఉత్తమ్ తండ్రి పురుషోత్తమ్ రెడ్డి దశదిన కర్మలో లక్ష్మారెడ్డి

వార్త మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 10 : హైటెక్స్ లో జరిగిన నలమాద పురుషోత్తమ్ రెడ్డి దశదిన కర్మలో పాల్గొన్నా మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తమ్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని.. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని భగవంతుని కేఎల్ఆర్ ప్రార్థించారు.ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుసూదన్ రావు, వెంకటేష్ గౌడ్, ధన్ రాజ్ గౌడ్ సహా పలువురు నేతలు నివాళులర్పించారు.

# అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేయాలి

## సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్



మిర్యాలగూడ, అక్టోబర్:-10 (వార్త మిర్రర్) ప్రజా సమస్యలపై బలమైన ప్రజా ఉద్యమాలు చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు, రైతు సంఘం నాయకులు అమరజీవి కామ్రేడ్ గొర్ల ఇంద్రా రెడ్డి మూడవ వర్ధంతి సభలో సీపీఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ అన్నారు.మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామం లో జరిగిన వర్ధంతి సభలో మాట్లాడారు. ప్రభుత్వాలు మారిన ప్రజల బతుకులు మారడం లేదని ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమస్యలు పెరిగిపోతూ ఉన్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం గ్రామ మండల, జిల్లా స్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని కోరారు ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కార్యకర్తలు ఉద్యమాలు చేపట్టాలన్నారు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రభుత్వాల సంస్థలను ప్రైవేటు పదం చేసి ప్రజల సంపదను ధారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. కార్మిక, రైతంగా, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ వాటిని నిర్వీర్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశ సంపదను కొందరి చేతిలో పెట్టి పేద ప్రజలను మరింత ఇబ్బంది పెట్టేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నాదని విమర్శించారు. దేశ సంపదను కాపాడుకోవడంతోపాటు ప్రజా సంక్షేమం కోసం అమరవీరుల స్ఫూర్తితో భవిష్యత్తులో ఉద్యమాలు చేపట్టాలని కోరారు., జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, రాగిరెడ్డి మంగా రెడ్డి, చౌగాని సీతారాములు, పాదూరి గోవర్ధనా, జిల్లా నగేష్, సైదమ్మ, గోవిందరెడ్డి, వెంకటరెడ్డి, జిల్లోజు శ్రీను, కుమ్మరి సైదులు, నాగ్ హుస్సేన్ మరియు ఇంద్ర రెడ్డి గారి కుటుంబసభ్యులు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# 'కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల కుట్ర చేస్తుంది.... సమాజ్వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 10... ప్రభుత్వం ప్రకటించిన బీసీల సామాజిక, ఆర్థిక సర్వే తెలంగాణ ప్రజల ఆకాంక్షల ను నిరాకరించడమే అవుతుందని సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి ఆరోపించారు మూలయం సింగ్ యాదవ్ రెండవ వర్ధంతి సభలో ప్రొఫెసర్ సింహాద్రి, రాష్ట్ర అధ్యక్షుడు, సమాజ్వాది పార్టీ, తెలంగాణ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయం వెనుకబడిన తరగతులకు తీరని అన్యాయం చేస్తుంది. కులగణన ద్వారా ఆర్థిక న్యాయాన్ని, సామాజిక న్యాయాన్ని ఆశించిన బీసీలకు నిరాశే మిగిలిందన్నారు. గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ కూడా బీసీ గణన పేరు మీద బీసీలను మోసం చేయాలని చూసిందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి కూడా కులగణనను చేయుటకు నిరాకరిస్తుంది. బహుశా వారు జనగణనలో(క్యాస్ట్ సెన్సెస్) లో ఓబీసీ గణన చేపట్టే అవకాశం ఉన్నది.ముఖ్యమంత్రి ప్రకటించిన బీసీ సర్వే బీసీలను విభజించి వారి మధ్య కొట్లాట పెట్టడమే అని సింహాద్రి అన్నారు. మొదట నుండి కులగనన చేస్తామని కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ చెప్పింది. ప్రభుత్వం వచ్చాక క్యాబినెట్లో నిర్ణయం తీసుకుందన్నారు అసెంబ్లీలో కులగనన కోసం ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఇందుకోసం ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. ఇవన్నీ జనవరి నుండి జరుగుతూ వచ్చినయ్. చివరికి కులగణన కాదని బీసీ కులాల సర్వే చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిర్ణయం వెనుకబడిన తరగతులను పర్మనెంట్ గా అధికారానికి, అభివృద్ధికి, అవకాశాలకు దూరం చేయడమే జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మొదటి నుండి బీసీ మేధావులు, ఉద్యోగులు, ప్రజాసంఘాల, కుల సంఘాల నాయకులు కులగననకై ప్రభుత్వానికి రిప్రజెంటేషన్ ఇస్తూ ఉద్యమిస్తూ వస్తున్నారు. కులగనన కోసం జనతాదల్లో భాగంగా మూలాయం సింగ్ యాదవ్, లాలూ ప్రసాద్ యాదవ్, శరత్ యాదవ్ లాంటివారు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి క్యాబినెట్ ద్వారా 1997 లో తీర్మానించినారు. కానీ తదనంతరం ఏర్పడ్డ అటల్ బిహారీ వాజ్పేయి, అద్వానీ ల ప్రభుత్వం కులగనన చేయుటకు నిరాకరించినారు. కులగనన సామాజిక పరివర్తనకు తోడ్పడు తుందని సింహాద్రి అన్నారు. కులాల మధ్య సమానతలను తగ్గించుటకు ఉపయోగపడుతుందని, పేదరికాన్ని, నిరుద్యోగాన్ని నిర్మూలించడా నికి సరైన ప్రభుత్వ పథకాలను చేపట్టవచ్చని తెలిపారు. వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ పెంపుదల కుల గణన ద్వారానే సాధ్యమవుతుంది. ముఖ్యంగా కోర్టులు ఆశించేది శాస్త్రీయ దృక్పథంతో వెనుకబాటు తనా న్ని నిర్ణయించాలని చెబుతున్నాయి.ఎంతో ప్రాముఖ్యత కలిగిన కులగనను కులరాజకీయ దృక్పథంతో చూడటంతో ఈ అంశానికి సరైన ఆదరణ లభించడం లేదు అని అన్నారు. సామాజిక పరివర్తన శాస్త్రీయ దృక్పథం ద్వారా కులగననను చేసినప్పుడే సాధ్యమవుతుంది. మూలాం సింగ్ యాదవ్ వర్ధంతి సభలో ప్రొఫెసర్ వెంకట్రాజయ్య, మహమ్మద్ వజీద్, ములాయం సింగ్ యాదవ్ యూత్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు మేకల బాలు యాదవ్ల పాల్గొని నివాళులర్పించారు.



# సబ్ కలెక్టర్ ని కలిసి ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సబ్ కలెక్టర్కు వినతిపత్రం

మిర్యాలగూడ అక్టోబర్ 10:-( వార్త మిర్రర్)ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి. పరంగి రాము ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలసి సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో అన్ని రకాల సమస్యల పరిష్కారానికి అని విధాలుగా ప్రజలను కలుపుకొని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కొరకు కృషి చేస్తానని అదేవిధంగా అన్ని వర్గాల ప్రజలు కూడా అదే విధంగా సహకారం అందించాలని వారు కోరారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ పోస్టింగ్ ద్వారా బాధ్యతలు స్వీకరించిన నారాయణ అమిత్ మాలేపాటిని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నల్గొండ జిల్లా బృందం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టియుసిసి జిల్లా కన్వీనర్ ఎండి జలీల్, ఏఐవైఎల్ జిల్లా నాయకులు గుడుగుంట్ల ఉదయ్ కుమార్, అశోక్ కుమార్, మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి శాంతి కుమారి, మంజుల, శైలజ, మాతంగి బాలు, కరుణాకర్, ఆంజనేయులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడలో వాడవాడల్లో సద్దుల బతుకమ్మ సంబరాలు

మిర్యాలగూడ అక్టోబర్ 10:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం, మండలం వాడ వాడలా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు వర్షం కారణంగా గురువారం రాత్రి ఘనంగా నిర్వహించలేక పోయారు. మధ్యాహ్నం నుండి భారీ వర్షం కురిసి తెరపి ఇచ్చి సాయంత్రం నుండి ముసురు వర్షం పడుతున్నది. అయినా ఒక మోస్తరు నుంచి భారీ సద్దుల బతుకమ్మలను రంగు రంగుల పూలతో అలంకరించి పూజలు చేసి ఆడుతున్న ప్రదేశానికి తీసుకు వచ్చారు. పట్టణంలోని ఈదులగూడ, వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం అవరణ, సంతోష్ నగర్, షాంతినగర్, షాబునాగర్, గాయత్రి నగర్, ఎన్ఎస్పీ క్యాంపు ఉత్సవ షెడ్ల కింద, ఫంక్షన్ హాలుల్లో, అపార్ట్మెంట్ల ఆవరణలలో ఇంకా అనేక చోట్ల వర్షం కురుస్తున్న సీతారామ మందిరం ముందు, కురియని ప్రాంతాలను ఎంపిక చేసి మహిళలు పిల్లలతో కలిసి డిజె బతుకమ్మ పాటలపై కొంతమంది ఆడగా, మరి కొన్ని చోట్ల మహిళలు పాడుతూ చప్పట్లు కొడుతూ ఆడారు. ఆయా ప్రాంతాల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు నాగలక్ష్మి భార్గవ్, ఆర్యవైశ్య సంఘం మహిళా నాయకులు రాయపుడి భవానీ, శాలిగౌరారం ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, సిఐటియు అంగన్వాడి టీచర్స్ యూనియన్ అధ్యక్షులు బొందు పార్వతి, బిసి మహిళా నాయకులు పందిర్ల పద్మావతి, శైలజ, జ్యోతి, శ్యామల, ఇందిరా, సరితలు పాల్గొన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పి కె. రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ఒన్ టూ టౌన్, రూరల్ ఇన్స్పెక్టర్లు కోట కరుణాకర్, పి. నాగార్జున, కే. వీరబాబు, ఎస్ఐలు బందోబస్తు నిర్వహించారు.



# చెరుపల్లి లక్ష్మమ్మ పార్థివ దేహానికి నివాళ్లు అర్పించిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కర్నాటి మనోహర్

వార్త మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 10 : చెరుపల్లి లక్ష్మమ్మ మరణ వార్త తెలిసి వెంటనే వారి స్వగ్రామం చిట్యాల వెళ్లి లక్ష్మమ్మ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి లక్ష్మమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కర్నాటి మనోహర్ అతని కుమారుడు చంద్రకాంత్..



# కనకదుర్గ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అమ్మవారిని దర్శించుకున్న మళ్లీ కంటే వీరన్న

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ అక్టోబర్ 10.... తార్నాక సండే మార్కెట్లో శ్రీ కనకదుర్గ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ తిరుమల్, వాసు, ఫణి, యోగి, శామెయిల్, మణికంఠ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని బిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న బిజెపి నాయకులు దర్శించుకుని పూజలు చేశారు.



# మున్సిపాలిటీ ప్రజలకు విజయం కలగాలి

మున్సిపల్ చేర్మెన్ బరిగెల హేమలత రాజు గౌడ్

తుక్కుగూడ ప్రతినిధి వార్త మిర్రర్ అక్టోబర్ 10 : మున్సిపాలిటీ ప్రజలు చేసే ప్రతి పనిలో అమ్మవారి ఆశీస్సులతో విజయం చేకూరాలని తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ బరిగల హేమలత రాజు గౌడ్ అన్నారు. శుక్రవారం విజయదశమి ( దసరా) సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో దుర్గామాత పూజ , వాహనాలకు ఆయుధ పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.... మున్సిపాలిటీ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండగను ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. వెంకట్రావు,మేనేజర్ పర్వతాలు,వైస్ చైర్మన్ భవాని వెంకటరెడ్డి, కౌన్సిలర్లు బోధ యాదగిరి రెడ్డి, వై శివకుమార్,బాకీ విలాస్, జాపాల భావన సుధాకర్,కొప్పుల పద్మా శివయ్య,బాదావత్ రవి నాయక్ మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.



## సీతాఫల్మండి బీదల బస్తి లో జరిగిన బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య కిషన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 10..... సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్మండి బీదల బస్తీ లో బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో బతుకమ్మ దసరా ఉత్సవాలు గంగాపురం కావ్య కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి సంబరాలలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని సనాతన ధర్మాన్ని కాపాడాలని ప్రజలందరికి ఐక్యమత్యతతో మెలగాలని కావ్య కిషన్ రెడ్డి అన్నారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో మీకు సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలుప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ గౌడ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, నాగేశ్వర్ రెడ్డి, రవి ప్రసాద్, ఆకారం రమేష్,ప్రభు గుప్తా, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, అనిత,అనుష , శ్యామసుందర్, మేకల కీర్తి హర్ష కిరణ్, శారదా మల్లేష్, శోభ రాణి, స్వర్గం భాగ్యమ, నాగరాణి, భానుమతి రామ్,సత్యవతి, భాస్కర్ గిరి, అంబాల రాజేశ్వరరావు, హనుమంతు ముదిరాజ్, శ్రీధర్, రాము వర్మ, వెంకటేష్ గౌడ్,పోచయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది.



## తార్నాక శ్రీకర్ అపార్ట్మెంట్ ఆవరణ లో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 10... తార్నాకలోని శ్రీకర్ శ్రీనివాస్ అపార్ట్మెంట్లో గురువారం సాయంత్రం ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. రంగు రంగుల పూలతో తయారు చేసిన బతుకమ్మలతో చిన్నారులు మహిళలు పెద్ద సంఖ్యలో చేరి బతుకమ్మ ఆడారు.



## వడయిగూడెంలో లో సద్దుల బతుకమ్మ సంబరాలు

### - ఆకట్టుకున్న దుర్గాదేవి ప్రతిమలతో బతుకమ్మలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదగిరిగుట్ట వడాయి గూడెంలో బతుకమ్మ బండ వద్ద గ్రామ మహిళలు సద్దుల బతుకమ్మ సంబరాలు అట్టహాసంగా నిర్వహించనున్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిర్వహించుకునే ఈ బతుకమ్మ పండగను చిన్నా, పెద్దా తేడా లేకుండా అంతా రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి దుర్గాదేవి ప్రతిమలతో బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో సందడి చేస్తారు. ఈ కార్యక్రమంలో వడైగూడెం గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు




## రోగాల పేరుతో పేదల నుండి ధనర్జనమే ధ్యేయంగా విచ్చలవిడిగా దండుకుంటున్న ప్రైవేట్ ఆస్పత్రులు

### - పట్టించుకోని జిల్లా వైద్యాధికారి

మిర్యాలగూడ 10 అక్టోబర్,( వార్త మిర్రర్)

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని అనుమతులు లేని ల్యాబ్ లు మరియు మెడికల్ షాపులను గుర్తించి వెంటనే సీజ్ చేయాలనీ మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ కి మిర్యాలగూడ పట్టణంలోని వివిధ ప్రజా సంఘాల నాయకులు వినతి పత్రం సమర్పించడం జరిగింది. పేదవాడి అనారోగ్య పరిస్థితులను ఆసరాగా తీసుకొని కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు మిర్యాలగూడ పట్టణంలో డాక్టర్స్ కాలనీ నందు పుట్టగొడుగుల వలె ప్రైవేట్ ఆసుపత్రులు వెలుస్తున్నాయని అన్నారు.ప్రైవేట్ ఆస్పత్రుల్లో అనుమతులు లేని రోగ నిర్ధారణ కేంద్రాలు (ల్యాబ్ లు) ఎన్నో నడుస్తున్నాయని,కనీసం ఫార్మసిస్టులు లేకుండానే హాస్పిటల్ అనుబంధంగా మెడికల్ షాపులు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు.ధనార్జనే ధ్యేయంగా నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఆసుపత్రుల యాజమాన్యాలపై వెంటనే తగు చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నారు,వైద్యానికి సంబంధించిన ధరల వినియోగ పట్టికను ఆసుపత్రి ఆవరణలో ప్రజలకు తెలిసేందుకు అందుబాటులో వాటి వివరాలను తెలియజేస్తూ పట్టికను ఉండే విధంగా చూడాలని ఆయన ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ గారిని కోరారు.కార్యక్రమంలో బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య, ఎఐయంఐయం నల్లగొండ జిల్లా కార్యదర్శి మరియు మిర్యాలగూడ పట్టణ కార్యదర్శి సయ్యద్ ఫారుక్ తో పాటుగా బీసీ సంఘాల వివిధ నాయకులు మరియు సామాజికవేత్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎస్బిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

### ముఖ్యఅతిథిగా విచ్చేసిన 20 వార్డు కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్

### బతుకమ్మ లాడిన మహిళలకు బహుమతులు అందజేసిన ఎస్బిఐ మేనేజర్

దేవరకొండ అక్టోబర్ 10 వార్త మిర్రర్ :తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండగ ప్రతీకగా నిలుస్తుందని దేవరకొండ ఎస్బిఐ మేనేజర్ ఫణిందర్ అన్నారు. సద్దుల బతుకమ్మని పురస్కరించుకొని గురువారం నాడు దేవరకొండ పట్టణంలోని ఎస్బిఐ ఆధ్వర్యంలో బ్యాంకు కార్యాలయం ముందు మహిళలు పెద్ద ఎత్తున హాజరై బతుకమ్మలు ఆడినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన 20 వార్డు కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్ బతుకమ్మ సంబరాలలో పాల్గొని మాట్లాడుతూ పువ్వులను పూజించే సంస్కృతి తెలంగాణలోనే ఉందని మహిళలు ఎంతో ఇష్టంగా గొప్పగా ఆడే పండుగ బతుకమ్మ అని తెలిపారు. గౌరమ్మను పూజిస్తూ పువ్వులను ఆరాధించే సంస్కృతి తెలంగాణలో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా బతుకమ్మలో పాల్గొన్న మహిళలకు కౌన్సిలర్ చేతుల మీదుగా బ్యాంక్ మేనేజర్ బహుమతులను అందజేశారు .ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది చరణ్



ప్రశాంత్ సీనయ్య ,శ్రీధర్, మనిషా, రాజకుమార్, ప్రవీణ్, శ్రీకాంత్, చక్రపాణి ,కలమ్మ, అఖిల, శాలిని రాజేశ్వరి, అనంత, మహేష్ ,నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్

పీ. ఏ.పల్లి అక్టోబర్ 10 వార్త మిర్రర్ స్థానిక సమస్యల పరిష్కారంతోపాటు మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ పిలుపునిచ్చారు. గురువారం నాడు పీ.ఏ.పల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రజలను మతం పేరుతో రెచ్చగొడుతూ పేదల దేశ సంపదను కార్పొరేటర్లకు కట్టబెడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇండియా బ్లాక్ పేరిట ప్రతిపక్షాలు గత ఎన్నికల్లో కొంతమేరకు బిజెపి ప్రభావాన్ని తగ్గించాలని బిజెపి అనుసరిస్తున్న మతోన్మాదంతో తగ్గించే దిశగా గ్రామాలలో ప్రజలను చైతన్యం చేస్తూ పోరాటాలు నిర్వహించాలని ఆయన అన్నారు. రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయకుండా సర్వేలు ప్రజాభిప్రాయం పేరిట కాలయాపన చేస్తుందన్నారు. రైతు భరోసా నిధులను మంజూరు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన తెలిపారు. రాబోయే రోజులలో ప్రజా సమస్యలపై పోరాటాలలో ముందుండాలని ఆయన



కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వారితోపాటు దేవయ్య రత్నం దానయ్య లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదం: హోంగార్డు మృతి

వార్త మిర్రర్ కోరుట్ల ప్రతినిధి అక్టోబర్ 10



జగిత్యాల జిల్లాలో పండగ పూట విషాదం నెలకొంది, ఆర్టీసీ బస్సు ఢీకొని ఈరోజు ఉదయం హోంగార్డు మృతి చెందిన విషాద ఘటన జగిత్యాల జిల్లా మెట్ పల్లి శివారులో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే.. మెట్ పల్లి పట్టణానికి చెందిన ఓంకార్ సుబ్బరాజు అనే హోంగార్డు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తు న్నారు. అయితే గురువారం తెల్లవారు జామున మెట్ పల్లి లోని ఓ టిఫిన్ సెంటర్కు వెళ్లి టిఫిన్ తీసుకొని ఇంటికి వెళుతుండగా నిజామాబాద్ నుంచి వరంగల్ వెళ్తున్న టిఎస్ 16 యూసీ 9963 నంబర్ గల ఆర్టీసీ బస్ స్థానిక హోండా షోరూం వద్ద ఢీకొట్టడంతో హోంగార్డు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసు కున్న మెట్ పల్లి ఎస్సై చిరంజీవి ఘటన స్థలానికి చేరుకుని హోంగార్డు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## సద్దుల బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ అక్టోబర్ 10 వార్త మిర్రర్ :

సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా గురువారం నాడు దేవరకొండ పట్టణంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం పట్టణ మహిళలతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ మహిళలను ఉత్సాహపరిచారు.మహిళల అభ్యర్థన మేరకు మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు.తెలంగాణలో మహిళలు అత్యంత ప్రీతి పాత్రంగా జరుపుకునే పండుగ ఏదైనా ఉందంటే అది బతుకమ్మ పండుగ మాత్రమేనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.మన సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మహిళలు అందరూ ఒకే చోట కలిసి పువ్వులను పూజించే పండుగ చేసుకోవడం గర్వకారణమన్నారు.తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్తున్నా తీరు చాలా గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరజ్ ఖాన్,కౌసలర్లు కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్, పూబోయిన భూదేవి సైదులు, ఆర్డీఓ శ్రీరాములు, డీఎస్పీ గిరిబాబు, సీఐ నరసింహులు,సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి,మహిళలు, యువజన నాయకులు బాబు రామ్ నాయక్,వివిధ అనుబంధ సంఘాల నాయకులు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దామరచర్ల మండలం లో పిడుగుపాటుతో ఒకరు మృతి, ముగ్గురి పరిస్థితి విషమం

మిర్యాలగూడ ,అక్టోబర్ :-10 (వార్త మిర్రర్) నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలోని వీర్లపాలెం గ్రామంలో గురువారం సాయంత్రం కురిసిన వర్షాలు, వ్యవసాయ పనిలో నిమగ్నమైన వారు వర్షం రావడంతో సమీపంలో ఉన్న సురక్షిత ప్రాంతాలకు కిందికి చేరడంతో పిడుగు పడి ఒకరు మృతి చెందగా, ముగ్గురికి తీవ్ర అస్వస్థతకు గురికావడంతో సమీపంలోని రైతులు మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం, గత వారం రోజులుగా తీవ్ర ఎండలో తో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు, మూడు రోజులుగా మధ్యాహ్న సమయంలో ఆకాశం మేఘాలతో ఏర్పడంతోపాటు పిడుగులు, మెరుపులతో చిన్నపాటి వర్షం రావడం ఈ రోజున పిడుగులు ఉరుములతో పాటు భారీ వర్షం కురవడంతో పాటు పిడుగుపాటుతో ఈ సంఘటన జరగటం దురదృష్టకరమని, ఇటీవల మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గ ప్రాంతాలలో అధిక వేడితో పాటు, అకాల వర్షాలు పడుతుండటం ఆశ్చర్యకరం, కావున జిల్లా వాతావరణ శాఖ అధికారులు వాతావరణ రిపోర్టును ప్రకటించాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు.



## ఘనంగా యువ నాయకుడు పూర్ణ చందర్ జన్మదిన వేడుకలు

శంకర్పల్లి అక్టోబర్ 10:(వార్త మిర్రర్): శంకర్పల్లి మున్సిపల్ లో పూర్ణచందర్ జన్మదిన వేడుకలను గురువారం నాడు 2వ వార్డు కౌన్సిలర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాలతో సత్కరించారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో మార్చి వార్డు సభ్యులు మధు మరియు నటరాజ్, నరేష్, మధు, శ్రీనివాస్, నిఖిల్, డేనియల్ పాల్గొన్నారు.



## బతుకమ్మ తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక మున్సిపల్ చైర్ పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్

తుక్కుగూడ వార్త మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 10 : మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని తుక్కుగూడ గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలలో గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్ పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జాపాల భావన సుధాకర్,రాజమోని రాజు, గ్రామ ఆడపడుచులు పెద్దెత్తున పాల్గొన్నారు



## దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న-మాజీ సర్పంచ్ పాండురంగ నాయక్ తనయుడు పానుగోతు తరుణ్ నాయక్

సంస్థాన్ నారాయణపూర్, అక్టోబర్10(వార్త మిర్రర్)యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద ట్రస్ట్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గాదేవిని దర్శించుకోని 50 కేజీల బియ్యం, అలాగే వివేకానంద యువ కేంద్రం ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గాదేవి ని దర్శించుకుని 6666/- రూపాయలు అందజేసిన వెంకంబావి తండ మాజీ సర్పంచ్ పానుగోతు పాండురంగ నాయక్ తనయుడు పానుగోతు తరుణ్ నాయక్.( నాయక్ నెట్ వరల్డ్ )



## లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు

### – శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా అందజేసిన మోర శ్రీదేవి-రఘు ప్రసాద్

దేవరకొండ అక్టోబర్ 10 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణంలో స్థానిక పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో దేవరకొండ పట్టణానికి చెందిన మోర శ్రీదేవి-రఘు ప్రసాద్ ల కూతురు తేజస్విని పుట్టినరోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర వారి ఆధ్వర్యంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలను, అమ్మవారికి నగల జడ సమర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ శివ పార్వతి మాట్లాడుతూ కూతురు పుట్టిన రోజు సందర్భంగా దేవి నవరాత్రులలో ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. దేవీ నవరాత్రులను ఎంతో భక్తి భావంతో నిర్వహిస్తారని అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆమె తెలియజేశారు. ఈ పండుగను ప్రజలంతా చక్కటి పండుగ వాతావరణం లో జరుపుకోవాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు చార్టెడ్ ప్రెసిడెంట్ పున్న శైలజ పూర్ణాచారి చోల్లేటిభాస్కరాచారి శిరందాసు సుదర్శన్ ఆలయ అర్చకులు వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.



## నంది హిల్స్ లో వేదిక కాన్వెంషన్ హాల్ ను ప్రారంభించిన..మల్ రెడ్డి రాంరెడ్డి

రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి )= అక్టోబర్ 10 :.... మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని నందిహిల్స్ కాలనీ లో వేదిక కాన్వెంషన్ హాల్ ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర రోడ్స్ లిడవులప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మల్ రెడ్డి రాంరెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి తో కలసి ప్రారంభించారు అనంతరం కాన్వెన్షన్ యాజమాని తెలంగాణ ఎస్ టీ సెల్ నాయకులు చెందునాయక్, వారిని శాలువా తో సత్కరించి గణస్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఐ ఎన్ టి యుసి అధ్యక్షులు సామ భాస్కర్ రెడ్డి గడ్డన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణేష్ నాయక్ నాదీహిల్స్ అధ్యక్షులు చల్ల సురేందర్ రెడ్డి కాలని సభ్యులు కాంగ్రెస్ నాయకులు స్వామినాయక్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## సద్దుల బతుకమ్మ వేడుకలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

వార్త మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 10 : మహేశ్వరం నియోజికవర్గం పరిధిలోని బాలాపూర్ గ్రామంలోని తన నివాసంలో సద్దుల బతుకమ్మ వేడుకలలో గురువారం బడంగ్పేట్ మేయర్ చిగురింత పారిజాత నరసింహ రెడ్డి పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆడపడుచులు పెద్దెత్తున పాల్గొన్నారు.





## దేవరకొండ ఎంపీడీవో కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు

### సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ

### దేవరకొండ ఎంపీడీవో డానియల్

దేవరకొండ అక్టోబర్ 10 వార్త మిర్రర్ :ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలంగాణ మహిళలు బతుకమ్మను ఆడుతున్నారని మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ పండుగ దేవరకొండ ఎంపీడీవో డానియల్ దేవరకొండ పట్టణంలో గురువారం నాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకలకు అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శిలు, ఐకెపి సభ్యులు, ఉపాధి హామీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యాలయంలో బతుకమ్మ పండుగను ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో డానియల్ మాట్లాడుతూ బతుకమ్మ అంటే బతుకునిచ్చే పండుగ అని తెలంగాణ అంటేనే చెరువులు కుంటలు అని చెరువులతో ప్రతి ఊరికి అనుబంధం ఉంటుంది అని ఆయన అన్నారు.బతుకమ్మ ఒక జీవమని అందులో చేర్చే ప్రతి పువ్వుకు జీవం ఉంది అని బతుకమ్మ ద్వారా చెరువులు శుద్ధి అవుతాయి అని ఆయన అన్నారు.మహిళలు భక్తి శ్రద్ధలతో బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ ఆనందంగా ఆడారని వారు అన్నారు. తెలంగాణ ఏ ప్రాంతంలో చూసినా బతుకమ్మ పాటలతో సందడి వాతావరణం ఉంటుందని వారు తెలిపారు.

## సూర్యప్రభ వాహనంపై శ్రీ శ్రీ శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామివారి తిరువీధి ఉత్సవం

ఎల్బీనగర్, 10 అక్టోబర్ వనస్థలిపురం, సచివాలయ నగర్ కాలనీ లోని శ్రీ శ్రీ శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. తిరుమల తిరుపతి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను తలపించే విధంగా జరుగుతున్న వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. గురువారం ఉదయం మంగళ వాయిద్యాలు, సుప్రభాత సేవ, సువర్ణ పుష్పార్చన , ఉత్సాహమూర్తులకు అభిషేకం, సూర్య వాహనంపై తిరువీధి ఉత్సవం, శ్రీవారి కళ్యాణ మహోత్సవం, అన్నదాన కార్యక్రమం, సాయంత్రం పుర వీధులలో చంద్రప్రభ వాహనంపై స్వామి వారి తిరు వీధి ఉత్సాహం, బతుకమ్మ పండుగ వైభవంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ చైర్మన్ రంగినేని వెంకట్రావు, ఆలయ కమిటీ చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి పి. సత్యనారాయణ, కో చైర్మన్ కే ఎల్ గణపతి, వైస్ చైర్మన్ లు జగదీష్ కుమార్, బీవీ పాపారావు, కే. సత్తయ్య, కోశాధికారి శ్రీధర్, సహా కోశాధికారి రామలక్ష్మి, జాయింట్ సెక్రటరీ పి.శ్యామల, ఆర్గనైజింగ్ సెక్రటరీ కే. సాంబ శివరావు, కార్యవర్గ సభ్యులు పి. సునీల్ కుమార్ గౌడ్, వెంకటేశ్వరరావు, టీవీ రమేష్ బాబు,అశోక్ కుమార్, సలహా దారులు యు. సూర్యనారాయణ, ఎస్.లక్ష్మీనారాయణ, ఈ.చంద్రశేఖర్ రెడ్డి, ఏం. జయ సూర్య, యు అనూప్ కుమార్ ల పర్యవేక్షణలో భక్తుల సౌకర్యార్థం చక్కటి ఏర్పాట్లను చేశారు.



# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

మందమర్రి అక్టోబర్ 10: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణంలో,మండలంలోని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ వేడుకలలో చివరి రోజున సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు చిన్న పెద్ద తేడాలేకుండా ఆనందంగా జరుపుకున్నారు.తీరొక్క పువ్వులతో ఉదయం నుండే మహిళలు బతుకమ్మలను అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం పట్టణంతో పాటు గ్రామాల్లోని ముఖ్య కూడళ్లలో బతుకమ్మలను ఒకచోట చేర్చి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఆనందంగా జరుపుకున్నారు. అంతకుముందు సద్దుల బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని మహిళలు తమ ఇండ్లలో రకరకాల పిండివంటలు తయారు చేసి బతుకమ్మలకు నైవేద్యంగా సమర్పించారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో, చిత్తు చిత్తుల బొమ్మ శివుడి ముద్దుల గుమ్మ అంటు బతుకమ్మ పాటలు పాడుతూ, సంప్రదాయ నృత్యాలు చేస్తూ సంతోషంగా వేడుకలు జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మలను సమీప వాగుల్లో చెరువులలో సంప్రదాయ బద్ధంగా నిమజ్జనం చేశారు. పట్టణంలోని సిఈఆర్ క్లబ్ సమీపంలోని వాగులో మందమర్రి (వి) ఊర చెరువు వద్ద ,రైల్వే స్టేషన్ సమీపంలోని చెరువు వద్ద నిమజ్జనం చేసేందుకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బతుకమ్మల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారుసింగరేణి ఆద్వర్యంలో.....సింగరేణి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలను పట్టణంలోని సింగరేణి హై స్కూల్ మైదానంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు ఉదయం నుండి తంగేడు,గునుగ,,బంతి తదితర తీరొక్క పువ్వులతో అందంగా అలంకరించిన బతుకమ్మలను సింగరేణి పాఠశాల మైదానానికి తీసుకువచ్చి మైదానంలో ఒకచోట పేర్చి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ కరతాల ధ్వనులతో,పాటలు పాడుతూ అంబరాన్నంటేలా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా అందంగా అలంకరించిన బతుకమ్మలను,ఉత్తమ బతుకమ్మ పాటలకు సింగరేణి యజమాన్యం బహుమతులు అందచేసింది.అనంతరం బతుకమ్మలను మైదానంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నీటి కొలనులో నిమజ్జనం చేశారు.





## అశోక్ నగర్ కాలనీలో మురుగు కాల్వలను నిర్మించండి

మిర్యాలగూడ అక్టోబర్ 10:-( వార్త మిర్రర్) మురుగు కాల్వ నిర్మించకపోవడంతో మిర్యాలగూడ పట్టణంలో 23 వ వార్డు అశోక్ నగర్ కాలనీలో గత ఐదారు సంవత్సరాల నుండి కొద్ది వర్షం రాగానే ఇదే పరిస్థితి అనేక బైక్ మెకానిక్ ల షాపులలోనికి వర్షపు నీరు చేరుతున్నాయి. దీంతో మెకానిక్ లు సుమారు 10 వేలు 20వేల వరకు నష్టపోవడం జరుగుతున్నదనీ, వార్డులో గల ఇండ్లలోకి నీళ్లు ప్రవేశించి ప్రజలకు ఇబ్బంది కలగడం జరుగుతుందన్నారు. కాలువ నిర్మాణానికి గత ఐదు సంవత్సరాలు నుండి మేము కొట్లాడిన కాలువ నిర్మాణానికి చేపట్టలేదన్నారు. గత పాలకులు ప్రస్తుత పాలకులు నిర్లక్ష్యానికి గురి చేయడం జరిగిందని ఇప్పటికైనా పాలకులు పట్టించుకోని కాలువ నిర్మాణాన్ని చేపట్టాలని ఎఐఎంఐఎం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారుక్, బిఎంపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య సమస్యను వివరించారు.




## సెవెన్ హిల్స్ కాలనీలో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు

ఎల్బీనగర్ 10 అక్టోబర్నాగోల్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ కాలనీలో బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కత్తుల రాంబాబు ఆధ్వర్యంలో సెవెన్ హిల్స్ కాలనీ ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకలకు మహిళలు అధిక సంఖ్యలో హాజరై తమ బతుకమ్మలతో ఆట పాటల తో ఆడుతూ, పాడుతూ కనువిందు చేశారు.



## కిష్టంపేట భవాని సేన దుర్గదేవి మండపం వద్ద బతుకమ్మ సంబరాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 10

శ్రీ దుర్గా శరన్నవరాత్రి లో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట భవాని సేన దుర్గాదేవి మండపం గురువారం రాత్రి బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో తయారుచేసిన బతుకమ్మలతో మహిళలు, బతుకమ్మ కమిటీ సభ్యులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. చిత్తూ చిత్తూలా బొమ్మ శివుడి ముద్దుల గుమ్మా అని బతుకమ్మ పాటలు పాడుతూ సంప్రదాయంగా నృత్యం చేస్తూ సంతోషంగా ఆడారు. ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ వారి జిల్లా దుర్గాదేవి ఉత్తమ ప్రతిష్ట పురస్కారం అందజేసిన

### - బిఆర్ఎస్ నాయకులు జనగాం పాండు -నీల ఓం ప్రకాష్ గౌడ్

యాదాద్రి వార్త ప్రతినిధి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని. ఎన్ఎస్ఎస్ . ఫౌండేషన్. వారి దుర్గదేవి ఉత్తమ ప్రతిమ పురస్కారాన్ని ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ యాదాద్రి జిల్లా ప్రతినిధి గణేష్ సాగర్ ,బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట వడాయి గూడెంలో శ్రీ దుర్గా దేవి ఉత్సవ కమిటీ వారికి భువనగిరి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా అవార్డును అందజేయడం జరిగింది ఈ సందర్భంగా జనగాం పాండు మాట్లాడుతూ దుర్గాదేవి మండపాన్ని అద్భుతంగా ఏర్పాటుచేసి మాల ధారణతో భక్తిశ్రద్ధలతో పూజలు చేసి ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ వారి పురస్కారాన్ని అందుకోవడం ఆ దుర్గాదేవి ఆశీస్సులు మీపై ఉన్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా దేవి వ్యవస్థాపక అధ్యక్షులు నీల ఓం ప్రకాష్ గౌడ్ ,గోడి శాల అమరేందర్ గౌడ్ ,బబ్బూరి శంకర్ గౌడ్, శెట్టి శ్రీకాంత్ యాదవ్, చుక్కల శెట్టి అశోక్ యాదవ్, నీల ఆంజనేయులు గౌడ్ ,గొట్టేటి యాదగిరి యాదవ్, శక్తి స్వామి శ్రీశైలం యాదవ్ ,బందారపు రంజిత్ గౌడ్ , నీల భరత్ గౌడ్, చుక్కల పోశయ్య శ్రీ దుర్గా దేవి ఉత్సవ కమిటీ సభ్యులు ప్రముఖ నాయకులు పాపిక అశోక్ ,ఎస్.కె యాకూబ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ వారి దుర్గాదేవి జిల్లా ఉత్తమ ప్రతిష్ట పురస్కారాన్ని

### - అనంతరం దుర్గా దేవి ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేసిన డా, ర్యాకల శ్రీనివాస్

భువనగిరి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి మండలం అనంతారం గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని. ఎన్ఎస్ఎస్.ఫౌండేషన్ వారి దుర్గదేవి ఉత్తమ జిల్లా ప్రతిమ పురస్కారాన్ని ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ యాదాద్రి జిల్లా ప్రతినిధి గణేష్ సాగర్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్ చేతుల మీదుగా అనంతారం దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగాడా, ప్రముఖ సామాజికవేత్త బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ దుర్గాదేవి శరన్నవరాత్రులు మాల ధారణతో భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, దుర్గాదేవి కృపని ఆశీస్సులని ప్రజలకు అందేలా చేసిన దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులను అభినందిస్తూ ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ వారి పురస్కారాన్ని అందుకోవడం ఆ దుర్గాదేవి ఆశీస్సులు మీపై ఉన్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఫణిందర్, మాజీ సర్పంచ్ చిందం మల్లికార్జున్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పకీర్ కొండల్ రెడ్డి, విట్టల్ ,వెంకటేష్ చల్ల పాండు ,ఎర్ర మహేష్ ,పల్లెపాటి కొండల్ ,పబ్బాల నరసింహులు శ్రీ దుర్గా దేవి ఉత్సవ కమిటీ సభ్యులు ప్రముఖ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో సహస్ర క్లబ్ ఆధ్వర్యంలో కుర్చీలు పంపిణీ

దేవరకొండ అక్టోబర్ 10 వార్త మిర్రర్ లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో దేవరకొండ పట్టణానికి చెందిన మోర శ్రీదేవి-రఘు ప్రసాద్ ల కూతురు తేజస్వినీ జన్మదినం సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులకు కుర్చీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి, చార్టెడ్ ప్రెసిడెంట్ పున్న శైలజ ఆలయ కమిటీ సభ్యులు పూర్ణాచారి చోల్లేటి భాస్కరాచారి ఆలయ అర్చకులు వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.



## ఉరి వేసుకొని యువకుని ఆత్మహత్య



మందమర్రి అక్టోబర్ 10: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణంలోని దీపక్ నగర్ కు చెందిన ఉదురుకోట నవీన్ (33) అనే యువకుడుజీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం డీగ్రీ వరకు చదువు కున్న నవీన్ కారు డ్రైవర్ గా కొంత కాలం పనిచేశాడు. గతంలో మార్కెట్ ఏరియాలో వ్యాపారం నిర్వహించినప్పటికి రాణించలేక పోయాడు. తలిదండ్రులు వృద్ధ వయస్సులో ఉండటం, ఎలాంటి జీవనోపాది లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెంది ఇంటి ఆవరణలోని వెనుక గదిలో దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని తల్లి లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పట్టణ అదనపు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.




## ప్రపంచ నిరాశ్రయుల దినోత్సవాన్ని

విశాఖపట్నం వార్త మిర్రర్ శంకబ్రత బాగ్చీ గారు విశాఖ పోలీస్ కమిషనర్ గా భాద్యతలు తీసుకున్న నాటి నుండి విధి నిర్వహణలో నగరంలో పర్యటిస్తున్నప్పుడు దయనీయమైన స్థితిలో ఉన్న ఒంటరి మహిళలు, అభాగ్యులను చూసి వెంటనే స్పందించి స్థానిక పోలీసుల ద్వారా ఎ.యు.టి.డి షెల్టర్ హోమ్స్ కి అప్పగిస్తూ సహకరిస్తున్నారు. ఈరోజు 10 అక్టోబర్ ప్రపంచ నిరాశ్రయుల దినోత్సవాన్ని ప్రభుత్వ కార్యక్రమంగా జరుపుతున్న విషయాన్ని తెలియజేసి పోలీస్ డిపార్ట్మెంట్ తరపున మద్దతు కోరగా వెంటనే ఎ.యు.టి.డి, జి.వి.యం.సి షెల్టర్ల సిబ్బందిని ఆహ్వానించారు. షెల్టర్లలో ఉన్న రెసిడెంట్స్ తో పాటు వెళ్ళి కలవడం జరిగింది. ఈక్యాంపెయిన్ ఉద్దేశ్యం వివరించి, రోజూ వారీ చేస్తున్న పనిలో పోలీస్ డిపార్ట్మెంట్ తో ఎదురవుతున్న సవాళ్ళను తెలియజేయడం జరిగింది. అక్టోబర్ చివరి శనివారం నాడు స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, పోలీసు సిబ్బందితో జరగబోయే సమావేశంలో ఎ.యు.టి.డి ని ఆహ్వానిస్తామని, అందరి సమక్షంలో చర్చిద్దామని హామీ ఇచ్చారు. బాగా పనిచేయండని ప్రోత్సహించారు.



## అక్కయ్యపాలెం లవ్లీ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నసంతర్పణ కార్యక్రమం

విశాఖపట్నం వార్త మిర్రర్

అక్కయ్యపాలెం శ్రీనివాస నగర్ లో లవ్లీ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల సందర్భంగా ఘనంగా అన్నసంతర్పణ కార్యక్రమం అనేది ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ ఒక అన్నసంతర్పణ కార్యక్రమానికి సుమారు 1400 మంది పైగా విచ్చేశారు.. ఈ సందర్భంగా లవ్లీ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో భవానీలు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో గత ఎనిమిది సంవత్సరాల నుంచి ఈ దేవీ నవరాత్రులు అంగరంగ వైభవంగా ప్రతి ఏటా జరుపుకుంటున్నామని, ఈ నవరాత్రుల తొమ్మిది రోజులు దుర్గామాతకు ఘనంగా పూజలు నిర్వహిస్తామని తెలిపారు. నవరాత్రుల సమయంలో రోజుకో కార్యక్రమాన్ని జరుపుకుంటామన్నారు. ఈ ఏట దుర్గాదేవి ప్రతిమను అందించిన బి ఏ రెడ్డికి అదేవిధంగా అక్కయ్యపాలెం శ్రీనివాస్ నగర్ ప్రజలు దేవి నవరాత్రుల సమయంలో మాలలో ఉన్న భవానీలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నందుకు లవ్లీ ఫ్రెండ్స్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జగన్ కి పంచలోహాల శ్రీవారి విగ్రహాన్ని బహుకరించిన "వాసుపల్లి"

**- మాజీ సీఎం జగన్ తో వాసుపల్లి భేటీ....**

**- మత్స్యకారులను చిన్నచూపు చూస్తున్న చంద్రబాబు...**

**- కానరాని పెంచిన మత్స్యకార భరోసా**

**- బుడమేరు వరదల్లో మత్స్యకార సేవలు తీసుకోవాల్సింది, అండగా నిలవాలని జగన్ పిలుపు**

విశాఖపట్నం వార్త మిర్రర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డినీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ గురువారం ఉదయం విజయవాడ కార్యాలయంలో భేటీ అయ్యారు. పలు రాజకీయ అంశాలపై మాజీ సీఎంతో వాసుపల్లి గణేష్ కుమార్ కాసేపు చర్చించారు. మత్స్యకారులకు అందాల్సిన భరోసా పట్ల రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని జగన్ సూచించారన్నారు. వాసుపల్లి గణేష్కుమార్ మాట్లాడుతూ ,మత్స్యకారులకు జగన్మోహన్ రెడ్డి ఎంతో అండగా నిలిచారని, అటువంటిది ఎన్నికల ముందు చంద్రబాబు మత్స్యకారులకు 10,000 ఇస్తున్న భరోసా 20, 000 పెంచుతామని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా భరోసా విస్మరించిందని వాసుపల్లి గణేష్ కుమార్ విమర్శించారు. మత్స్యకారులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని, ధ్వజమెత్తారు. విజయవాడలో వచ్చిన బుడమేరు వరదలు సమయంలో మత్యకార గజ ఈతగాళ్లు సాయం ప్రభుత్వం తీసుకుని వుంటే ప్రజలకు సత్వర సేవలు అందేవన్నారు. వారికి కూడా తాత్కాలిక ఉపాధి దొరికేది అని అభిప్రాయ పడ్డారు. అలాగే, వాలంటీర్లు వున్నా సరే ప్రభుత్వ సాయం ప్రజలకు సకాలంలో చేరి వుండేది అన్నారు. ఇదేనా చంద్ర బాబు నాయుడు 40 ఇయర్స్ ఇండస్ట్రీ అనుభవం అని ఆయన ఎద్దేవా చేశారు.ఇప్పటికే రాష్ట్రంలో ప్రజలకు జగన్మోహన్ రెడ్డి అధికారంలో లేని లోటు కనిపిస్తోందన్నారు. వందరోజుల పాలనకే నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటించారని, అందని కాడికి దోచుకునే విధంగా పది రోజులకు గానూ మూడు పూటల భోజనాలకు ఏకంగా రూ.250 రూపాయలు చొప్పున 368 కోట్ల రూపాయలు, కేవలం అగ్గిపెట్టెలు కొవ్వొత్తుల కోసం రూ. 21 కోట్లు ఖర్చును చూపించి చంద్రబాబు ప్రభుత్వం దోచుకోవడం సిగ్గుచేటు అన్నారు. అలాగే, విశాఖ వైఎస్ఆర్సిపి జిల్లా



అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ తో సమన్వయం చేసుకుంటూ వచ్చే ఏ పి జమ్లి ఎలక్షన్లో ఎమ్మెల్యే సీట్లు అన్ని కైవసం చేసుకోవాలని జగన్ సూచించారు అన్నారు. జగన్మోహన్ రెడ్డికి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు మెండుగా ఉన్నాయని త్వరలో ఆంధ్రప్రదేశ్ కి మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యి అండగా నిలవనున్నారని వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు.



## శ్రీ శ్రీనివాస కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో సందడి

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

హయత్ నగర్ డిపో రోడ్డు శ్రీ శ్రీనివాస కాలనీలో శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు అట్టహాసంగా నిర్వహించనున్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిర్వహించుకునే ఈ బతుకమ్మ పండగను చిన్నా, పెద్దా తేడా లేకుండా అంతా రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో సద్దుల బతుకమ్మ ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస కాలనీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీనివాస కాలనీ కమిటీ సభ్యులు కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి ఉత్సవాల్లో ఎమ్మెల్యే గణబాబు పాల్గొన్నారు

విశాఖపట్నం వార్త మిర్రర్

గాజువాక డిపో వద్ద దసరా నవరాత్రుల సందర్భంగా దుర్గమ్మను దర్శించుకుని అమ్మవారు రథం ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు . ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది మరియు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ పండుగ పలు వార్డులలో ఏర్పాటు చేసిన బతుకమ్మలు

### మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 10

గడిచిన ఎనిమిది రోజులుగా తీరొక్కపూలతో ఎంతో సంబురంగా జరుపుకున్న బతుకమ్మ వేడుకల్లో భాగంగా చౌటుప్పల పట్టణ కేంద్రంలోని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు 18, వార్డు పైలాన్ పార్క్,16 వార్డు సంతోషిమాత దేవాలయం మరియు 11వ వార్డు మార్కండేయ గుడిలో ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మను ఆడబిడ్డలతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి కామిషెట్టి శైలజ భాస్కర్, నాయకులు మాజీ ఎంపీపీ చిక్క నరసింహ, కానుగుల వెంకటయ్య, ఆవుల యేసు,గోశిక నరసింహ, వినయ్, మసనం శ్రీను, గోశిక నరసింహ, చిక్క శ్రీనివాస్, కాసోజు గోవర్ధన చారి, రాకేష్ రెడ్డి, వర్కాల రాములు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 10

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి హనుమాన్ నగర్ లో శ్రీ దుర్గా మాత శరన్న రాత్రులు నవరాత్రుల ఉత్సవాల్లో గురువారం రోజున దుర్గామాతకు సన్నిధిలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. తనంతరం భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ కమిటీ సభ్యులు తడక అమర్, పబ్బు వినోద్ గౌడ్,చప్పిడి హరీష్ రెడ్డి, ఉడుత శ్రీకాంత్, సోను నాయక్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చప్పిడి శ్రీనివాస్ రెడ్డి,కాసోజు గోవర్ధన చారి, కట్టే కృష్ణ, తదితరులు పాల్గొన్నారు..



## వల్లభాపూర్ దుర్గామాత కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

ఎల్బీనగర్ 10 అక్టోబర్

వల్లభపూర్ గ్రామంలో దేవి నవరాత్రుల ఘనంగా జరుపుకున్నారు. మహా అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాత జూపల్లి యాదగిరి రావు, రామారావు లను వల్లభపూర్ గ్రామ పెద్దలు,ప్రజలు అందరూ కలిసి దుర్గా అమ్మవారికి ఒడి బియ్యం, పూజలు, అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి గ్రామ పెద్దలు, దుర్గామాత కమిటీ సభ్యులు కలిసి వర్షం వచ్చినా లెక్క చేయకుండా మహా అన్నదాన కార్యక్రమానికి సహకరించిన వారికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నారు.



## లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 10... లాలాపేట్

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.

సంఘం శాశ్వత గౌరవ అధ్యక్షులు నేతి రాములు గుప్త, అధ్యక్షులు మడిపడగ శ్రీనివాస్ గుప్త, ప్రధాన కార్యదర్శి పందిరి సాంబ శివ రావు గుప్త, కోశాధికారి ఎనిషెట్టి భాస్కర్ పాల్గొని బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లాలాపేట ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఎనిషెట్టి కృష్ణ,కే ఇంద్రయ్య, ఎం రవి ప్రకాష్, ఇంగు వెంకటేశం, పి.ప్రసాద్, ఈ.వెంకటేష్, జి.నగేష్, మహిళా అధ్యక్షురాలు ఏనిశెట్టి శ్రీదేవి, ప్రధాన కార్యదర్శి ఉప్పల లక్ష్మి, కోశాధికారి స్వాతి, ఎం అన్నపూర్ణ, ఎన్. వరలక్ష్మి, ఈ.సుగుణ, ఈ. వీణ, ఎం. అనురాధ తదితరులు పాల్గొన్నారు.



## సర్వేల్ శ్రీశ్రీశ్రీ దుర్గామాత భక్త భక్తజన బృందం అన్నదాన కార్యక్రమం

### - కట్టెల బాలకృష్ణ రమ్య దంపతుల ఆధ్వర్యంలో

సంస్థాన్ నారాయణపురం అక్టోబర్ : 10 ( వార్త మిర్రర్ )

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సర్వేల్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందని ఏసీపీ మధుసూదన్ రెడ్డి అన్నారు. దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా అన్నదాన పోషకులు కట్టేల రమ్య బాలకృష్ణ దంపతులు దుర్గామాత సన్నిధిలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ ఏసీ పి మధుసూదన్ రెడ్డి , నారాయణపురం ఎస్ఐ జగన్ పాల్గొని దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీశ్రీశ్రీ దుర్గామాత భక్తజన బృందంక ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందని పట్టణ కేంద్రంలోని పలు వార్డులలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. దుర్గాదేవి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అన్నదాన పోషకులు కట్టేల రమ్య బాలకృష్ణ దంపతులను ఈ సందర్భంగా అభినందించారు. ఆ దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గుత్త శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మానుపాటి సతీష్ కుమార్, చిలకరాజు రాజు, ఎల్లంకి చంద్రయ్య, వెనుముల శేఖర్ రెడ్డి, సుక్క స్వామి ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.